TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 96 | ఆదివారం 9 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



శిరోమణి అకాలీ దళ్ సంచలన

## నిర్ణయం.. డీలిమిటేషన్‌కు మద్దతు ప్రకటిస్తూ..

పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని ఇటీవల కలిసిన శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు.

2



జార్ఖండ్‌లో విద్యార్థుల

## ఆందోళనలు.. సానుకూలంగా ప్రభుత్వ రెండో దఫా చర్చలు

ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు జార్ఖండ్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఓసారి వారితో చర్చలు జరపగా.. తాజాగా శనివారం రెండో దఫా చర్చలు నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలు సహా పలు అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు.

2




2

ఆ సూసైడ్ నోట్ ఎక్కడ..?

## ఉదయ్ కృష్ణారెడ్డిని ప్రశ్నించిన సీపీ సజ్జనార్

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసులో ట్విస్ట్ నెలకొంది. సూసైడ్ నోట్, ఆధారాలున్న ఐఫోన్ మాయమయ్యాయి ఈ కేసుపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయనను సీపీ సజ్జనార్ ఈరోజు (శనివారం) విచారించారు. అయితే, తాను రాసిన సూసైడ్ నోట్‌ను ఉదయ్ కృష్ణారెడ్డి మాయం చేశాడు. ఈ నోట్‌లో అన్ని ఆధారాలను ఐఫోన్‌లో పొందపరిచానని ఆయన రాశాడు.



డిగ్రీలు మాత్రమే కాదు.. దేశ స్వప్నాన్నీ

# సాకారం చేయాలి

- 'ఐఐటీ విద్యార్థులను కలుసుకోవడం సంతోషంగా ఉంది
- ఇవాళ్టి నుంచి మీ కొత్త ప్రయాణం ప్రారంభమైంది
- అనుకున్న గమ్యాన్ని చేరేందుకు కష్టపడి పనిచేయాలి
- విద్య, నైపుణ్యాలను దేశ అభివృద్ధికి ఉపయోగించాలి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

దేశ రాజధానిలో ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. సుమారు 3 వేల మందికి పైగా గ్రాడ్యుయేట్లు ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలు అందుకోగా.. వారిలో 587 మంది పీహెచ్‌డీ అభ్యర్థులు ఉన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్, శంకర్ దయాళ్ శర్మ గోల్డ్ మెడల్ సహా పర్ఫెక్ట్ టెన్ గోల్డ్ మెడల్స్‌ను కూడా ప్రదానం చేశారు మోదీ. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తూ.. 'ఐఐటీ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.



పెద్ది సుదర్శన్ కుటుంబానికి కేసీఆర్

## అండ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం



2

దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. పెద్ది కుటుంబానికి పార్టీ తరఫున రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో కోటి రూపాయలు, వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ. 25 లక్షలు ఇచ్చి అండగా నిలవాలని అధినేత నిర్ణయించారు. పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు.

అమ్మాయిలూ.. ఆ ఆఫర్ల వలలో

## పడకండి.. జాగ్రత్త: సీపీ సజ్జనార్

అమ్మాయిలూ.. రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వలలో పడకండి.. జాగ్రత్త అని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ (సఎసవతీఖఝస జూ ాఖయఖఅఖతీ) హెచ్చరించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వెనుక సైబర్ మోసం ఉందని వ్యాఖ్యానించారు. కొత్త డేటింగ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారని పేర్కొన్నారు.

2



హైడ్రాలో ఉద్యోగాల కోసం వస్తే

## అవమానిస్తారా..

2



హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను అవమానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు.

ఆ వంద మంది ఎమ్మెల్యేలు

## ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తున్నారు: సిపిఐ నారాయణ

**అమరావతి:**

సిపిఐ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో అవినీతి పెరిగింది ఆరోపణలు చేశారు. వంద మంది ఎమ్మెల్యేలు వారికి వారే ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మార్పు రావాలి, మార్పు కావాలి అనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సిపిఐ నేత నారాయణ మీడియాతో మాట్లాడారు. ఇసుక నుంచి సబ్ రిజిస్ట్రార్ల వరకు అవినీతి పెరిగిపోయిందని దుయ్యబట్టారు. గతంలో రూ.100 అడిగితే, ఇప్పుడు రూ.150 అడుగుతున్నారని చురకలంటించారు. అధికారులతో పాటు రాజకీయ అవినీతి కూడా బాగా పెరిగిపోయిందని నారాయణ విమర్శలు గుప్పించారు. కేంద్ర నుంచి మొదలు పెడితే రాష్ట్రం వరకు అన్ని చోట్ల అవినీతి ఉందని ఆరోపణలు చేశారు. మార్పునకు నాంది పలకాలని పిలుపునిచ్చారు.



# డిగ్రీలు మాత్రమే కాదు.. దేశ స్వప్నాన్నీ సాకారం చేయాలి

'ఐఐటీ విద్యార్థులను కలుసుకోవడం సంతోషంగా ఉంది
ఇవాళ్టి నుంచి మీ కొత్త ప్రయాణం ప్రారంభమైంది

అనుకున్న గమ్యాన్ని చేరేందుకు కష్టపడి పనిచేయాలి


విద్య, నైపుణ్యాలను దేశ అభివృద్ధికి ఉపయోగించాలి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి



దేశ రాజధానిలో ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవ కార్యక్రమం



శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. సుమారు 3 వేల మందికి పైగా గ్రాడ్యుయేట్లు ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలు అందుకోగా.. వారిలో 587 మంది పీహెచ్‌డీ అభ్యర్థులు ఉన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెంట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్, శంకర్ దయాళ్ శర్మ గోల్డ్ మెడల్ సహా పర్ఫెక్ట్ టెన్ గోల్డ్ మెడల్స్‌ను కూడా ప్రదానం చేశారు మోదీ. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తూ.. 'ఐఐటీ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ఇవాళ్టి నుంచి మీ కొత్త ప్రయాణం ప్రారంభమైంది' అని అన్నారు. విద్యార్థులు కేవలం డిగ్రీలు తీసుకోవడం లేదని.. దేశ స్వప్నాలను సాకారం చేసే బాధ్యతను స్వీకరిస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థి మనసులో ఎన్నో ఆలోచనలు, కలలు, లక్ష్యాలు ఉంటాయన్న ప్రధాని.. లక్ష్యాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, తాము అనుకున్న గమ్యాన్ని చేరేందుకు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఐఐటీల్లో పొందిన విద్య, నైపుణ్యాలను దేశ అభివృద్ధికి ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐఐటీ ఢిల్లీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరమ్ ప్రజ్ఞ' ఏఐ ఆధారిత హైపెర్ఫార్మెన్స్ సూపర్ కంప్యూటింగ్ సదుపాయాన్ని వర్చువల్ ప్రారంభించారు. కృత్రిమ మేధ, పరిశోధన, ఆవిష్కరణల రంగాల్లో దేశ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు ఈ సదుపాయం దోహదపడనుంది. ఈ ఏడాది స్నాతకోత్సవంలో ఐఐటీ ఢిల్లీలో కొత్తగా ప్రారంభించిన ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ, ఎంఎస్సీ, బయోలాజికల్ సైన్సెస్, ఎంఏ కల్చర్, సొసైటీ అండ్ థాట్ కోర్సుల తొలి బ్యాచ్ విద్యార్థులు కూడా డిగ్రీలు అందుకున్నారు.






## శిరోమణి అకాలీ దళ్ సంచలన నిర్ణయం.. డీలిమిటేషన్‌కు మద్దతు ప్రకటిస్తూ..

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని ఇటీవల కలిసిన శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను తక్షణమే చేపట్టాలని శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు పేర్కొన్నారు. తమ పార్టీ సిక్కుల బోధనల నుంచి స్ఫూర్తి పొందిందని.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం సిక్కు గురువులు పోరాడారని చెప్పారు. శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ సభలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఇప్పటికే తమ పార్టీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో ప్రధాని మోదీతో భేటీ అనంతరం డీలిమిటేషన్‌కు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మద్దతు ప్రకటించడంతో రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కాగా, లోక్‌సభలో శిరోమణి అకాలీ దళ్ పార్టీకి ఒక స్థానం ఉంది.

## జార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళనలు.. సానుకూలంగా ప్రభుత్వ రెండో దఫా చర్చలు

రాంచీ: అన్వేషనేత్రం ప్రతినిధి

ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు జార్ఖండ్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఓసారి వారితో చర్చలు జరపగా.. తాజాగా శనివారం రెండో దఫా చర్చలు నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలు సహా పలు అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. చర్చల అనంతరం మాట్లాడిన విద్యార్థులు.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అయితే, తమ డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఎదురుచూస్తున్నట్లు నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులు పేర్కొన్నారు. కాగా, జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు 15 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో నిరసన దీక్షలు, ధర్నాలు కొనసాగుతున్నాయి. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జీూాజ), జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జీూాజ-జ+ూ) నిర్వహించిన పలు పోటీ పరీక్షల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఈ సందర్భంగా వారు ఆరోపిస్తున్నారు. 14వ జేపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్ష పేపర్లతో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు లీక్ కావడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నమోదైన పేపర్ లీక్ కేసులపై సీఐడీ విచారణ సక్రమంగా జరగడం లేదని, నామమాత్రంగానే దర్యాప్తు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా 14వ జేపీఎస్సీ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, గత ఏడేళ్లుగా జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ ద్వారా నిర్వహించిన అన్ని నియామక పరీక్షలపై సీబీఐ లేదా ఈడీ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. పరీక్షా విధానంలో మరింత పారదర్శకత తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అందుకు ఓఎంఆర్ షీట్లలో ఐదో ఆప్షన్‌గా 'చీశీ ్‌వఎజ్‌వస' అనే ఎంపికను చేర్చాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆ సూసైడ్ నోట్ ఎక్కడ..? ఉదయ్ కృష్ణారెడ్డిని ప్రశ్నించిన సీపీ సజ్జనార్


హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసులో ట్విస్ట్ నెలకొంది. సూసైడ్ నోట్, ఆధారాలున్న ఐఫోన్ మాయమయ్యాయి ఈ కేసుపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆయనను సీపీ సజ్జనార్ ఈరోజు (శనివారం) విచారించారు. అయితే, తాను రాసిన సూసైడ్ నోట్‌ను ఉదయ్ కృష్ణారెడ్డి మాయం చేశాడు. ఈ నోట్‌లో అన్ని ఆధారాలను ఐఫోన్‌లో పొందపరిచానని ఆయన రాశాడు. ఆ ఐ ఫోన్‌ను కూడా మాయం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. సూసైడ్ నోట్‌లో రాసిన వివరాల గురించి ప్రశ్నించినా ఉదయ్ కృష్ణారెడ్డి సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. సూసైడ్ నోట్‌ను తాగిన మైకంలో రాశానని ఆయన కస్టడీలో చెప్పాడు. ఆ నోట్ ఇప్పుడు ఎక్కడ ఉందో తనకు తెలీదని ఉదయ్ కృష్ణారెడ్డి అంటున్నాడు. సూసైడ్ నోట్ ఎక్కడ ?? నోట్ బయటకు ఎలా వచ్చిందని సీపీ సజ్జనార్ ప్రశ్నించారు. దానికి కూడా ఉదయ్ కృష్ణారెడ్డి నోరు మెదపలేదని సమాచారం.

## పెద్ది సుదర్శన్ కుటుంబానికి కేసీఆర్ అండ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం

హైదరాబాద్,

దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. పెద్ది కుటుంబానికి పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో కోటి రూపాయలు, వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ.25 లక్షలు ఇచ్చి అండగా నిలవాలని అధినేత నిర్ణయించారు. అంతటితో కాకుండా పిల్లల భవిష్యత్తు, వారి చదువు తదితర కుటుంబ సంక్షేమానికి సంబంధించి పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు. పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మల కార్యక్రమాలు ముగిసిన తర్వాత జిల్లా పార్టీ ముఖ్యులు కూర్చొని వారి కుటుంబానికి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటారని, ఎల్లకాలం వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భరోసా ఇచ్చారు.



## అమ్మాయిలూ.. ఆ ఆఫర్ల వలలో పడకండి.. జాగ్రత్త: సీపీ సజ్జనార్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

అమ్మాయిలూ.. రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వలలో పడకండి.. జాగ్రత్త అని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ (ఎఎవతీఖిఝిఁ జూ ాఖియఖిఅఖితీ) హెచ్చరించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వెనుక సైబర్ మోసం ఉందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అమ్మాయిలు, యువతులే టార్గెట్‌గా సైబర్ కేటుగాళ్లు కొత్త డేటింగ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్‌లో ఆకర్షణీయమైన పోస్టర్లతో సైబర్ క్రిమినల్స్ యువతులకు వల వేస్తున్నారని తెలిపారు. - రూ.1,249 అంటూ ప్యాకేజీలు ప్రకటించారని తెలిపారు. షాపింగ్, ఈవెంట్లు, పెళ్లిళ్లకు తోడుగా వస్తామంటూ వివిధ ధరలతో సైబర్ క్రిమినల్స్ ఆఫర్లు ఇచ్చారని



వెల్లడించారు. పదిగంటల ఫుల్ డే ప్యాకేజీ రూ.4,499 అంటూ సైబర్ కేటుగాళ్లు ప్రచారం చేశారని సీపీ సజ్జనార్ తెలిపారు. ఏఐతో రూపొందించిన లేదా ఇంటర్నెట్ నుంచి సేకరించిన హ్యాండ్సమ్ యువకుల ఫొటోలతో ఫేక్ ప్రొఫైల్స్ సృష్టించారని చెప్పుకొచ్చారు. ఈ మెసేజ్ చేసిన అమ్మాయిలతో తియ్యటి మాటలతో చాటింగ్ చేస్తారని.. ఆపై అసలు మోసం ఉంటుందని అన్నారు. బుకింగ్ కన్ఫర్మేషన్, సెక్యూరిటీ డిపాజిట్, అడ్వాన్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తారని చెప్పుకొచ్చారు. డిజిటల్ వాలెట్లు, క్యూఆర్ కోడ్ల ద్వారా వేలాది రూపాయలను సైబర్ కేటుగాళు దోచుకుంటున్నారని వెల్లడించారు.

### వ్యక్తిగత వివరాలు, ఫొటోలు షేర్ చేయొద్దు..

డబ్బులు తీసుకున్న తర్వాత అకౌంట్లు బ్లాక్ చేసి సైబర్ క్రిమినల్స్ మాయం అవుతారని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. చాటింగ్ సమయంలో సేకరించిన ఫోన్ నంబర్లు, ఫొటోలతో బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు. అపరిచిత వ్యక్తులను నమ్మి నేరుగా కలిస్తే ట్రాప్ చేసే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఇలాంటి మోసపూరిత ప్రకటనలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారని వివరించారు. మోసాలకు పాల్పడుతున్న సైబర్ క్రిమినల్స్‌పై వేగంగా దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆకర్షణీయమైన ఆఫర్లను చూసి ముందస్తుగా ఒక్క రూపాయి కూడా చెల్లించొద్దని వార్నింగ్ ఇచ్చారు. అపరిచిత వ్యక్తులతో చాటింగ్, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు షేర్ చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల సోషల్ మీడియా, ఆన్‌లైన్ పరిచయాలపై అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు.

## హైడ్రాలో ఉద్యోగాల కోసం వస్తే అవమానిస్తారా..


### నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాల్సిందే: హరీశ్ రావు

హైదరాబాద్,

హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను అవమానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు.

### హరీశ్ రావు పోస్ట్..

'విద్యార్థులు, నిరుద్యోగులు అంటే మీ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష రేవంత్ రెడ్డి? అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా? లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా? ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో 'క్రిమినల్ వేస్ట్' అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే 'యథా రాజా.. తథా అధికారులు' అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు? అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. 32 నెలలు దాటింది, ఆ హామీ ఏమైంది?' అని ప్రశ్నించారు. 'రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా? నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడంతో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం.. జాబ్స్ ఇవ్వడం లేదు. భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి ఏకంగా విద్యార్థులపైనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి.. నిరుద్యోగులు మీపై జాలి అడగడం లేదు. మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారు. ఉద్యోగం అడగడం నేరం కాదు. ప్రశ్నించడం నేరం కాదు. ప్రభుత్వాన్ని నిలదీయడం నేరం కాదు. ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం కనీసం ఉద్యోగం కోసం వచ్చిన నిరుద్యోగులను గౌరవించడం నేర్చుకోవాలి. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి' అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# లోతైన సంక్షోభంలో విద్యా వ్యవస్థ!




ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రజాభిప్రాయానికి స్పందించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. బాధ్యత అనేది రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. అయితే అది కేవలం మంత్రి రాజీనామాతో ముగియకూడదు. పరీక్షల నిర్వహణ సంస్థలు, నియామక సంస్థలు, పోలీసు దర్యాప్తు యంత్రాంగం, సైబర్ భద్రతా వ్యవస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, పోటీ పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన అన్ని పరిపాలనా సంస్థలకు కూడా సమానంగా వర్తించాలి. సంస్థాగత బాధ్యత లేకుండా రాజకీయ బాధ్యత ప్రతీకాత్మకంగానే మిగిలిపో తుంది. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్య ప్రజాస్వామ్య పాలనలో మరో కీలక కోణాన్ని గుర్తుచేస్తుంది. శాంతియుత నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధ హక్కు. అదే సమయంలో చట్టం, శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాను కేవలం ఒక వ్యక్తి రాజకీయ పరాజయంగా మాత్రమే చూడకూడదు. అది భారత విద్యా వ్యవస్థలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోతున్న లోతైన సంస్థాగత సంక్షోభానికి ప్రతీకగా భావించాలి. ఈ రాజీనామా ప్రజా ఒత్తిడితో జరిగిందా, రాజకీయ వ్యూహంలో భాగమా అన్నది పక్కన పెడితే, విద్యార్థులు లేవనెత్తిన ప్రధాన ప్రశ్నలకు ఇంకా సమాధానాలు లభించలేదు. భారతదేశం తన పరీక్షా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని తిరిగి నెలకొల్పగలదా? బాధ్యత అనేది కేవలం రాజకీయ త్యాగాలకు మాత్రమే పరిమితమవుతుందా? మౌనంగా ఉండేందుకు నిరాకరిస్తున్న యువత ఆకాంక్షలకు పాలన అనుగుణంగా మారగలదా? విద్యార్థుల ఉద్యమం ఒక చారిత్రక విజయాన్ని సాధించింది. మంత్రి రాజీనామా ప్రజాస్వామ్య పోరాటానికి నైతిక విజయమే అయినప్పటికీ, ఒక వ్యక్తిని మార్చడం ద్వారా వ్యవస్థాగత లోపాలు తొలగిపోతాయని భావించడం సరళీకరణ అవుతుంది. ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షలలో అక్రమాలు, పరిపాలనా పారదర్శకత లోపం, విద్యాసంస్థలపై తగ్గుతున్న విశ్వాసం వంటి సమస్యలు దశాబ్దాలుగా పేరుకుపోయిన నిర్మాణాత్మక వైఫల్యాలు. ఒక రాజీనామాతో అవి అంతరించిపోవు. అత్యంత విశేషమైన అంశం జనరేషన్ –జెడ్ ఒక స్వతంత్ర రాజకీయ శక్తిగా అవతరించడం. గతంలో విద్యార్థి ఉద్యమాలు రాజకీయ పార్టీల ఆధిపత్యంలో నడిచినప్పటికీ, ఈ ఉద్యమం డిజిటల్ సమీకరణ, వికేంద్రీకృత నాయకత్వం, సమస్యల ఆధారిత రాజకీయాల చుట్టూ రూపుదిద్దుకుంది. నేటి యువతకు సిద్ధాంత నినాదాల కంటే విద్యా న్యాయం, ఉపాధి అవకాశాలు, పారదర్శక పరిపాలన వంటి అంశాలే ముఖ్యంగా మారాయి. ఇది భారత ప్రజాస్వామ్యంలో భాగస్వామ్య స్వరూపం మారుతున్నదనడానికి నిదర్శనం. ఈ నిరసనలు పరీక్షా సంస్కరణలకే పరిమితం కాకుండా, యువతలో పెరుగుతున్న అసంతృప్తికి ప్రతీకగా మారాయి. నిరుద్యోగం, ఉద్యోగ అవకాశాలపై అనిశ్చితి, వరుసగా జరుగుతున్న పరీక్షా అవకతవకలు, ప్రభుత్వ సంస్థలపై తగ్గుతున్న నమ్మకం –ఇవన్నీ కలిసి యువతలో తీవ్ర నిరాశను కలిగించాయి. అందువల్ల ఈ ఉద్యమం ఒక పరీక్ష గురించి మాత్రమే కాకుండా, ఒక తరం భవిష్యత్తు గురించి సాగిన పోరాటంగా మారింది. ఈ పరిణామం రాజకీయ బాధ్యత గురించి కూడా ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తింది. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రజాభిప్రాయానికి స్పందించాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. బాధ్యత అనేది రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. అయితే అది కేవలం మంత్రి రాజీనామాతో ముగియకూడదు. పరీక్షల నిర్వహణ సంస్థలు, నియామక సంస్థలు, పోలీసు దర్యాప్తు యంత్రాంగం, సైబర్ భద్రతా వ్యవస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, పోటీ పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన అన్ని పరిపాలనా సంస్థలకు కూడా సమానంగా వర్తించాలి. సంస్థాగత బాధ్యత లేకుండా రాజకీయ బాధ్యత ప్రతీకాత్మకంగానే మిగిలిపోతుంది. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్య ప్రజాస్వామ్య పాలనలో మరో కీలక కోణాన్ని గుర్తుచేస్తుంది. శాంతియుత నిరసన వ్యక్తం చేయడం ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధ హక్కు. అదే సమయంలో చట్టం, శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ఈ రెండింటి మధ్య సమతుల్యతను పాటిస్తూ, పోలీసు చర్యలు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, పౌరహక్కులను గౌరవించే విధంగా ఉండాలి. ప్రజాస్వామ్యం విభేదాలను అణచివేయడం వల్ల కాదు; ప్రజల ఆందోళనలను నిర్మాణాత్మకంగా వినడం వల్ల బలపడుతుంది. సమకాలీన రాజకీయ చర్చలను ప్రభావితం చేయడంలో సామాజిక మాధ్యమాల పాత్ర కూడా ఎంతో పెరిగింది. మీమ్స్, వ్యంగ్య చిత్రాలు, డిజిటల్ ప్రచారాలు ప్రజల దృష్టిని ఆకర్షించే శక్తివంతమైన సాధనాలుగా మారాయి. అయితే అవి సంక్లిష్టమైన విధాన చర్చలను అతిగా సరళీకరించే ప్రమాదం కూడా ఉంది. ప్రజాభిప్రాయం వైరల్ కథనాల కంటే ఆధారాలతో కూడిన సమాచారంపై ఆధారపడాలి. అదే విధంగా, ఇ–20 ఇథనాల్ మిశ్రమ ఇంధనం చుట్టూ జరిగిన చర్చలు ప్రజల విశ్వాసం పారదర్శకమైన శాస్త్రీయ సమాచారంపై ఆధారపడుతుందని స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత, సాంకేతిక మార్పులకు సంబంధించిన ప్రభుత్వ విధానాలు నిరంతర ప్రజా చర్చకు లోనవ్వాలి. ప్రజలకు ప్రయోజనాలు, ఖర్చులు, దీర్ఘకాలిక ప్రభావాలపై స్పష్టమైన ఆధారాలతో కూడిన సమాచారం అందించాలి. ఈ రాజీనామా భారత రాజకీయాల్లో ఒక మలుపుగా నిలుస్తుందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ప్రజల నిరంతర ఒత్తిడి ప్రభుత్వాలను తమ నిర్ణయాలను పునఃపరిశీలించడానికి దారితీయగలదనే విషయాన్ని ఇది సూచిస్తుందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీనిపై తుది తీర్పు భవిష్యత్ రాజకీయ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

**గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం**

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'ద్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ–పేపర్ చందా ఈ–పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




## మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ – కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

## రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

**ఎంఎస్‌ఎంఇలకు మద్దతును పెంచాయి**

**రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు**

**ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస**

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్‌ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్‌ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్‌ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తు కోసం..శిక్షా రేవల్యూషన్ .. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి







**మిర్యాలగూడ, అన్వేషనేత్రం:**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షా రేవల్యూషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ పట్టణంలోని ఎన్.ఎస్.పి క్యాంప్ గ్రౌండ్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఛాత్రోన్ కీ గూంజ్ -- స్టూడెంట్స్ కాంక్లావ్" కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని,విద్యార్థులు,యువత, నిరుద్యోగులతో కలిసి రాహుల్ గాంధీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల గొంతుకను వినడం,వారి సమస్యలను పరిష్కరించడం, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భవిష్యత్తు అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.విద్యార్థుల ఆకాంక్షలు,అభిప్రాయాలు,సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఛాత్రోన్ కీ గూంజ్ --స్టూడెంట్స్ కాంక్లవ్" ద్వారా విద్యార్థులు,యువత తమ భవిష్యత్తు,విద్య,ఉపాధి తదితర అంశాలపై తమ గొంతును వినిపించే అవకాశం కలిగిందన్నారు.దేశ నిర్మాణంలో యువత,విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని,వారికి అన్ని విధాలుగా అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,వందలాది మంది విద్యార్థులు,యువకులు, పాల్గొన్నారు.







**నకిరేకల్ :-**

1). కేతపల్లి మండలం చీకటిగూడెం గ్రామానికి చెందిన వెంబడి అఖిల్ గారి జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి.,
2).నార్కెట్పల్లి మండలం అమ్మనబోలు గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టిమల్ల గణేష్ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి.,
3).చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన జక్కల శ్రీశైలం గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

**ఈరోజు గౌరవ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు**

విదేశీ ప్రయాణాన్ని ముగించుకుని విచ్చేసిన సందర్భంగా చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు. గౌరవప్రదంగా హైదరాబాదులో తన నివాసంలో కలవడం జరిగింది... అయితే ఈ మధ్యలో జరుగుతున్నటువంటి టిటిడి భూమి విషయంలో ఎవరు తొందర పడొద్దు అని అనవసర విషయాలను చర్చించొద్దని చెప్పడం జరిగింది... త్వరలో ఈ టిటిడి భూమి విషయంపై స్థానిక శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారి తో గ్రామ పెద్దలతో భూమి యజమానులతో కలిసి చర్చించి ....నిర్ణయం తీసుకుంటా అని చెప్పడం జరిగింది.



# నాగార్జునసాగర్‌లో నీరు నామమాత్రమే.. వరి వద్దు

## ఆరుతడి పంటల వైపు రైతులను మళ్లించాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## 2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేస్తాం

**నల్లగొండ, ఆగస్టు 8 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

ఎల్‌నినో ప్రభావంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు కనిష్ఠ స్థాయికి చేరాయని, ప్రస్తుతం ఉన్న నీరు తాగునీటి అవసరాలకు మాత్రమే సరిపోతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎగువ నుంచి నీరు వచ్చే అవకాశాలు కూడా లేకపోవడంతో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగు చేయకుండా ఆరుతడి పంటల వైపు మళ్లేలా అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలని సూచించారు. నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం మృత నిల్వ స్థాయిలో నీరు ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినా సాగుకు విడుదల చేసే పరిస్థితి లేదన్నారు. ఉన్న నీరు 2027 జూన్ వరకు తాగునీటి అవసరాలకు మాత్రమే సరిపోతుందని చెప్పారు. ఏఎంఆర్‌పీ కూడా సగం మాత్రమే నిండిందని, గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదన్నారు. రానున్న రోజుల్లో 'సూపర్ ఎల్‌నినో' ప్రభావం దక్షిణ తెలంగాణపై ఎలా ఉంటుందో అంచనా వేయలేని పరిస్థితి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. పంట మార్పిడిలో భాగంగా జిల్లాలో ఇప్పటికే 33 వేల ఎకరాల్లో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేశారని, ఈ విస్తీర్ణాన్ని లక్షన్నర ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.

**భూసారం కాపాడుకోవాలి:** ప్రాజెక్టుల కింద వరుసగా రెండు పంటలు వరి సాగు చేయడం వల్ల భూసారం దెబ్బతింటోందని మంత్రి అన్నారు. అధికంగా ఎరువులు వినియోగించడం, నిరంతర వరి సాగుతో భవిష్యత్తులో ఇతర పంటలు పండించలేని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు కూరగాయలు, ఉద్యాన పంటలు సాగు






చేయడంతోపాటు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లేలా అధికారులు చైతన్యం కల్పించాలని సూచించారు. జిల్లాలోని 9 వేల విద్యుత్ పరివర్తకాలపై అధిక భారం ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన విద్యుత్ సామగ్రిని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాకు 5 వేల తుంపర సేద్య పరికరాలు అవసరమని అధికారులు కోరగా, వాటిని వెంటనే మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తి:** నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను 2028 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్‌పీ, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చన్నారు. ఎస్ఎల్‌బీసీ పనులకు ఎంతైనా ఖర్చు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. కరువు పరిస్థితుల్లోనూ, శ్రీశైలం ప్రాజెక్టు మృత నిల్వకు చేరినా ఎస్ఎల్‌బీసీ ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అండగా నిలవాలని, ప్రజల్లో ధైర్యం నింపాలని మంత్రి సూచించారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను తరచుగా నిర్వహించాలని ఆదేశించారు.

**పంట మార్పిడిపై దృష్టి పెట్టాలి:** ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో సాగునీటి కొరత మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు. తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో రైతులు మెట్ట పంటలు సాగు చేసేలా పంట మార్పిడిపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులను చైతన్యపరచాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గిపోవడంతో ప్రాజెక్టుల్లో తగినంత నీరు లేదన్నారు. రానున్న రోజుల్లో ఎగువ నుంచి సాగునీరు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో పంటలు, తాగునీరు, ఇతర అవసరాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించేందుకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సెప్టెంబర్‌లోనూ సూపర్ ఎల్‌నినో ప్రభావం కొనసాగేందుకు అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినట్లు కలెక్టర్ తెలిపారు. ఉత్తర తెలంగాణలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉన్నా దక్షిణ తెలంగాణలో వర్షాలు తక్కువగా ఉండవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 15 వరకు మాత్రమే ఆరుతడి పంటలు వేసుకునే అవకాశం ఉన్నందున వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులను చైతన్యపరచాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో పైకప్పులపై వర్షపు నీటి నిల్వ నిర్మాణాలను ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్‌రెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ ముఖ్య ఇంజినీర్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, హాలియా, నిడమనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. ప్రాజెక్టులు, భూగర్భ జలాలు, వ్యవసాయం, ఉద్యాన శాఖలు, విద్యుత్ విభాగం, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు ప్రస్తుత సాగునీటి పరిస్థితి, పంటల సాగు, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన చర్యలపై సమావేశానికి వివరాలు సమర్పించారు.

# ప్రజా వీరుడు -- తెలంగాణ బంధక్






పండుగ సాయన్న జయంతి శుభాకాంక్షలు తెలుపుతున్న.....
???పనికర కృష్ణ బహుజన

??ప్రజల కోసం పోరాడిన మహావీరుడు, తెలంగాణ గర్వకారణం ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పండగ సాయన్న సేవలను అధికారికంగా మరింత గుర్తించి ఆయన చరిత్రను భావితరాలకు చేరవేసేలా తగిన చర్యలు చేపట్టాలని జై భీమ్ ఆర్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పనికర కృష్ణ బహుజన కోరారు.

బడుగు, బలహీన వర్గాల బాగోగుల కోసం తన జీవితాన్ని అంకితం చేసి, పెత్తందారీ వ్యవస్థను ధైర్యంగా ఎదిరించిన పండుగ సాయన్న స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం. ఆయన త్యాగం, ధైర్యం, ప్రజాసేవ, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు.

జై తెలంగాణ -- జై పండుగ సాయన్న!



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక. జాతీయ అధ్యక్షులు గౌరవ శ్రీ మేడి పాపన్న మాదిగ గారి ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ గారి పిలుపు మేరకు ఈ రోజున అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఈనెల 11న ఆలేరు మండల కేంద్రంలో జరగబోయే జిల్లా సాధన జయప్రదం చేయుటకై కరపత్ర ఆవిష్కరణ అడ్డగూడూరు మండల అధ్యక్షులు మంద మహేష్ మాదిగ గారి ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ ఆవిష్కరణ కార్యక్రమనికి. ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు ఇటికాల ఆంజనేయులు మాదిగ గారు హాజరై మాట్లాడుతూ ఆలేరు మండలంలో జరగబోయే జిల్లా సదస్సును అడ్డగోడూరు మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిగ్రీ రిజిస్ట్రేషన్ లో ఇచ్చిన అంబేద్కర్ అభ్యాస పథకాన్ని వెంటనే అమలు చేయాలని అలాగే మాదిగ ఉద్యమకారులకు పెన్షన్ అమలు చేయాలని కోరారు నిరుపేద దళిత కుటుంబాలకు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో గుండాల మండల అధ్యక్షుడు నత్తి కృష్ణ మాదిగ మండల ఉపాధ్యక్షులు చేడ రవి మాదిగ మండల నాయకులు బోడ వెంకన్న చేడకిషోర్ గూడెం దామోదర్ బాలముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు







# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు అరికట్టాలి

### ఆగస్టు 10న జరిగే జైల్ బరో జయప్రదం చేయండి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :08 ( అన్వేషనేత్రం ):**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ బరోను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరిగే జైల్ బరోను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార జిపు యాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సుమారుగా 24 కోట్ల రేషన్ కార్డులు ఉన్నాయని అంత్యోదయ కార్డులు రెండు కోట్ల 25 లక్షలు, మొత్తం లబ్ధిదారులు 80 కోట్ల మంది ఉన్నారని, తెలంగాణలో సుమారుగా కోటి కార్డులు. మూడు కోట్ల 25 వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, అయితే తెలంగాణ ప్రభుత్వం బియ్యం తప్ప ఏ నిత్యవసర వస్తువులు అందించడం లేదన్నారు, 16 రకాల వస్తువులు ఇవ్వాలని తెలిపారు కేంద్ర ప్రభుత్వం సామ్రాజ్యవాద శక్తులకు లొంగిపోయి అమెరికా నుండి మక్కజొన్న పత్తి. చేపలు తదితర వ్యవసాయ ఉత్పత్తులను జీరో టార్క్ తో దిగుమతి చేసుకోవడానికి అంగీకరించడం దేశ రైతాంగ కార్మిక వర్గం వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తుందని విమర్శించారు, కార్మికులు దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం కార్మికుల హక్కులపై దాడి అని అన్నారు 2005లో గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తూ వి బి జి రాంజీ పేరుతో కేంద్రం కొత్త పథకాన్ని తీసుకురావడం గ్రామీణ పేదల జీవనోదిపై దెబ్బ అని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి అనుకూలంగా వ్యవహరిస్తూ విద్యుత్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తుందని, రైతు డిస్కౌంట్ బిల్లును అమలు చేయడానికి మూడవ డిస్కౌంట్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని వేద విధిగా కొనసాగించాలి, ఈ బిజీ రాంజీ బిల్లును రద్దు చేయాలి లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కోరుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న జరిగే జైల్ బరో కార్యక్రమాలకు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్, ప్రజా సంఘాల నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, వజ్జా శ్రీనివాస్, చెరుకు సత్యం, శివకృష్ణ, బత్తిని సైదులు, భూపాల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్‌లపై మటన్, చేపల విక్రయాలకు చెక్

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: మున్సిపల్ కమిషనర్

నల్లగొండ, ఆగస్టు 8 (అన్వేషణేత్రం ప్రతినిధి): నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఫుట్‌పాత్‌లు, రహదారులు, ఇతర ప్రజా ప్రదేశాల్లో మటన్, చేపల విక్రయాలకు ఇకపై అనుమతి లేదని మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ స్పష్టం చేశారు. అనుమతులు, లైసెన్సులు ఉన్న దుకాణ ప్రాంగణాల్లోనే విక్రయాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆదివారాల్లో ఫుట్‌పాత్‌లపై మాంసం, చేపల విక్రయాలు సాగుతుండటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపారు. విక్రయాల అనంతరం వ్యర్థాలను రహదారులు, డ్రైన్లలో పడవేయడంతో అపరిశుభ్రత, దుర్వాసనతో పాటు ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రజల



నుంచి అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలకు ఉపక్రమించినట్లు తెలిపారు.ఫుట్‌పాత్‌లు, రహదారులు, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రదేశాలను వ్యాపార కార్యకలాపాలకు వినియోగించరాదని కమిషనర్ స్పష్టం చేశారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం--2019లోని సెక్షన్ 146(3), మాంసం కోయడం, వధకు సంబంధించిన సెక్షన్ 152తో పాటు ఇతర నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.నిబంధనలు అతిక్రమించి ఫుట్‌పాత్‌లపై మటన్, చేపల విక్రయాలు నిర్వహిస్తే వ్యాపారం నిలిపివేయడం, ఆక్రమణలను తొలగించడం, లైసెన్సుపై చర్యలు తీసుకోవడం, అవసరమైతే దుకాణాలను మూసివేయడంతో పాటు సామగ్రిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రజారోగ్యం, పారిశుధ్యం, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మాంసం, చేపల వ్యాపారులు మున్సిపల్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ కోరారు

**నకిరేకల్ :-**

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన పందిరి మమత గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన రూ.1,75,000/- విలువైన చెక్కును నేడు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు...



# పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు అందించాలి

### ట్యాంక్‌బండ్‌పై సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

### బీసీ జేఏసీ కన్వీనర్ బద్రబోయిన సైదులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 08 ( అన్వేషనేత్రం ):**

పీడిత, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన తెలంగాణ బంధువు పండుగ సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బీసీ జేఏసీ కన్వీనర్ బద్రబోయిన సైదులు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పండుగ సాయన్న జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించి అణగారిన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పండుగ సాయన్న జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు.ఆనాడే పెత్తందారులను ఎదిరించి పేద, బడుగు బలహీన వర్గాలకు విముక్తి కల్పించేందుకు పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించి, సామాజికంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని




పేర్కొన్నారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు బడుగు బలహీన వర్గాలకు చెందిన మహనీయుల చరిత్రను ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పండుగ సాయన్న వంటి మహనీయుల జీవిత చరిత్రలను అధికారికంగా నమోదు చేసి భావితరాలకు అందించాలని కోరారు.తక్షణమే ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని పాఠ్యపుస్తకాల్లో పండుగ సాయన్న జీవిత చరిత్రను చేర్చి, ఆయన పోరాట స్ఫూర్తిని విద్యార్థులకు, భావితరాలకు పరిచయం చేయాలని కోరారు.పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాలను రేపటి తరానికి అందించేందుకు బీసీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బైరోజు మదనాచారి బీసీ చేసిన నాయకులు కూరాకుల శ్యాంసుందర్ కక్కిరేణి నాగేంద్రబాబు ముత్యం నాగేంద్రబాబు యోగి వీరు నరేష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వరి వేసి రైతులు నష్టపోవద్దు

### జిల్లాలో వచ్చే ఆరు నెలల పాటు లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం

### రైతులతో మాట - పంట మార్పిడికి బాట తో 10 రోజుల పాటు పంట మార్పిడి పథకం స్పెషల్ డ్రైవ్

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు:08 ( అన్వేషనేత్రం ):**

జిల్లాలో వాతావరణం అనుకూలించేలా లేనందున, ఈ ఏడాది వానలు ఆశించిన స్థాయిలో పడకపోవడంతో రైతులు వరి వేసి నష్టపోవద్దని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. జూన్, జూలై నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, రాబోయే సెప్టెంబర్‌లోనూ ఎల్ నినో ప్రభావంతో వానలు తక్కువగానే ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు వెళ్లకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని ఆయన సూచించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ తో కలిసి ఎల్ నినో ప్రభావంపై అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం, నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ, ప్రాజెక్టులలో సమృద్ధిగా నీరు లేనందున నీటి విడుదల పై స్పష్టత లేదన్నారు. జిల్లాలోని 190 పెద్ద చెరువుల్లో చాలా వరకు 25 నుంచి 50 శాతం నీటితోనే ఉన్నాయని, భూగర్భ జలాలు కూడా రీఛార్జ్ కావడం లేదని తెలిపారు. ప్రస్తుతం ఆగస్టు 8వ తేదీకి వచ్చేశామని, ఇప్పుడు వరి నాట్లు వేస్తే అవి కోతకు వచ్చేసరికి నవంబర్, డిసెంబర్ అవుతుందని కలెక్టర్ వివరించారు. అప్పటికి వర్షాలు ఉండవని, ప్రాజెక్టుల్లో నీళ్లు అయిపోతే పంట ఎండిపోయి రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలో ఇంకా 2.35 లక్షల ఎకరాల్లో సాగు ప్రారంభం కావాల్సి ఉందని, ఆ రైతులంతా ఆలోచించుకోవాలని కోరారు.

10 రోజుల పాటు పంట మార్పిడి పథకం స్పెషల్ డ్రైవ్











పంట మార్పిడిపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు రైతులతో మాట - పంట మార్పిడికి బాట అనే పంట మార్పిడి పథకాన్ని స్పెషల్ డ్రైవ్ గా తీసుకొని ఈ నెల 10 వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. 10 రోజుల పాటు ప్రతి అధికారి కనీసం 10 మంది రైతులను వ్యక్తిగతంగా కలిసి అవగాహన కల్పిస్తారన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఏఈఓలు, మహిళా సంఘాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని, గ్రామ స్థాయిలో రైతు వేదికల ద్వారా ప్రత్యామ్నాయ పంటల లాభాలను వివరిస్తారని తెలిపారు. వరికి బదులు కందులు, పెసర్లు, మినుములు, మొక్కజొన్న వేరుశనగ, ఆయిల్ ఫామ్ వంటి ఆరుతడి పంటలు, కూరగాయలు పండించాలని రైతులకు సూచించారు.

కరువు వచ్చిన అండగా ఉంటాం -- తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్

రాష్ట్రంలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నా ప్రజలెవరూ అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ భరోసా ఇచ్చారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని, సాగునీటి కష్టాల నుంచి గట్టెక్కేందుకు సాగర్‌లో వరుణ యాగం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ఈనెల 10వ తేదీన నాగార్జున సాగర్‌లో "వరుణ యాగం" నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. యాదగిరిగుట్ట అర్చకుల ఆధ్వర్యంలో జరిగే ఈ క్రతువులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం ప్రభుత్వం అందిస్తుందని, నిత్యావసర వస్తువుల సరఫరాపై కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వెల్లడించారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం మెస్ ఛార్జీలను 40 శాతం పెంచామని తెలిపారు. బాలికలకు కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తొండ గ్రామంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు 8 నెలల్లో పూర్తి చేస్తామన్నారు.

ఈ పత్రికా విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, ఇరిగేషన్ సి ఇ నాగభూషణం, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**నకిరేకల్ :-**

నకిరేకల్ పట్టణానికి చెందిన పగిడిమర్రి మధుసూధన్ శర్మ గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి., నకిరేకల్ పట్టణానికి చెందిన భోగాని శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..



# ఏనుముల తిరుపతి రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి సోదరులు, శ్రీ ఏనుముల తిరుపతి రెడ్డి గారి జన్మదిన సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.ఈ పుట్టినరోజు మీ జీవితంలో మరెన్నో సంతోషాలు, విజయాలు, శుభపరిణామాలకు నాంది కావాలని కోరుకుంటూ, మీరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.ప్రజా జీవితంలో మీ కుటుంబానికి ఉన్న విశిష్టమైన స్థానానికి మరింత గౌరవం చేకూరేలా, మీరు చేపట్టే ప్రతి కార్యక్రమంలో విజయం సాధించాలని కోరుకుంటూ...జన్మదిన శుభాకాంక్షలు తిరుపతి రెడ్డి గారు

ఉపేందర్ వీరిశెట్టి



అన్వేషణేత్రం

# ఏఐసీసీ చీఫ్ ఖర్గేను కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...

## మేడి పాపన్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మరియు రాష్ట్ర అధ్యక్షుడు కేదాస్ మోహన్ అన్న పిలుపుల మేరకు అంబేద్కర్ అభయహస్తం అమలుకై ఉద్యమిద్దాం

చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేద్దాం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ





సూర్యాపేట : అంబేద్కర్ అభయహస్తం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడలో ఏమ్మార్పిస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ ఆధ్వర్యంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. . మధ్యాహ్నం ఒంటి గంటకు పురపాలక సంఘం ప్రాంగణంలో సభ జరుగుతుందని పేర్కొన్నారు. సభకు మాదిగలు, దళితులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు.గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడారని, వర్గీకరణ సాధించినప్పటికీ దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, భూమిలేని ఎస్సీ కుటుంబాలకు భూమి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు దళితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దళితుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలుతరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శులు మిద్దె వెంకటయ్య, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల వెంకన్న మాదిగ, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి సూరయ్య మాదిగ, జిల్లా నాయకులు మొండికత్తి లింగయ్య మాదిగ, కందుకూరు నాగేశ్వరరావు మాదిగ, ఉప్పల వినోద్ మాదిగ, నారకట్ల ప్రసాద్ మాదిగ, పంది ఏసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ఈరోజు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొర్రూర్ మాజీ సర్పంచ్ పెదగాని సోమన్న గారి తల్లి గారైన పెదగాని సోమక్క గారి మూడవరోజు సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వాణి శ్రీకాంత్ రాజు గారు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది వారి వెంట శ్రీధర్ గారు, వెంకటనారాయణ గారు, బద్రి గారు, కుమారస్వామి గారు, దుర్గరాజు గారు, సయ్యద్ గారు, సైదులు గారు, ప్రసాద్ గారు, చిరంజీవి గారు, శ్రీనివాస్ గారు, గిరి గారు, ఈసుబ్ గారు, కేశవాచారి గారు, సాగర్ గారు, రవీంద్ర చారి గారు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డి నియోజకవర్గ అభివృద్దే షబ్బీర్ ఆలీ లక్ష్యం

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి,

బీబీపేట్,ఆగస్టు 08, నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ నుంచి 75.19 కోట్ల నిధులు మంజూరు కావడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అహర్నిశలు కృషి చేస్తూ నిధులు మంజూరు చేయించడం పట్ల ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాల్లో రాష్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజా పాలనలో ముందుకు సాగుతుందన్నారు నియోజకవర్గంలో విద్య, వైద్యం, త్రాగునీరు వంటి రంగాలకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆయా రంగాల్లో నిధులకు ప్రజా ప్రభుత్వానికి నివేదిస్తూ నిధులు మంజూరుకు కృషి చేస్తున్నారన్నారు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రత్యేక చొరవతో రానున్న రోజుల్లో నిధుల కేటాయింపుల వల్ల అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గానికి మహర్దశ కలగనుందన్నారు నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు, మంత్రివర్గానికి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు



## వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

### కేసీ వేణుగోపాల్ తోనూ సమావేశం అయిన రామకృష్ణ





త్వరలో జరగనున్న వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టాన పెద్దలకు పార్టీ సీనియర్ నేత పెరుమాండ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆదివారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో మార్యదపూర్వకంగా కలిసారు. అనంతరం పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తో రామకృష్ణ సమావేశం అయ్యారు. అధిష్టాన పెద్దలతో భేటిలో... కాంగ్రెస్ కార్యకర్తగా, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వరంగల్ నియోజక వర్గం, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం చేస్తోన్న పనిని వివరించారు. పలు రాష్ట్రాల లో ఎన్నికల అబ్జర్వర్ గా పని చేశారు. ఎస్సీ వర్గానికి చెందిన తన కుటుంబం... తాత, తండ్రి సైతం కాంగ్రెస్ పార్టీగా విధేయుడిగా ఉన్నట్లు తెలిపారు. ఎన్ ఎస్ యూ ఐ లో సామన్య కార్యకర్తగా మొదలైన తన జీవితం... దాదాపు రెండు దశాబ్దాలుగా పార్టీలోనే కొనసాగుతుందని అగ్రనేతల దృష్టికి తీసుకెళ్లారు. విదేశాల్లో డాక్టర్ చదువులు చదివినా... స్వరాష్ట్ర ప్రజలకు సేవల చేయాలన్నదే తన కోరిక అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు తాను సైతం పోలీస్ కేసుల పాలై ఇంకా కోర్ట్ ల చుట్టూ తిరుగుతున్నట్టు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున యువతలో ఆశలు చిగురించాయని, తాజాగా జన్ జీ కోసం రాహుల్ చేస్తోన్న పోరాటాలు రాష్ట్రంలో యువతను కాంగ్రెస్ వైపు నడిపిస్తున్నాయన్నారు. ఈ దిశలో దశాబ్దానికి పైగా పార్టీ కోసం శ్రమిస్తోన్న తనకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వంలో భాగమయ్యే కార్పోరేషన్ చైర్మన్ పదవి లో నైనా ప్రజలకు మరింత చేరువవుతానని తెలిపారు. పార్టీలో తన సేవల్ని గుర్తించి... మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తన పేరు కార్పోరేషన్ చైర్మన్ పదవికి 30 ముప్పై లేఖలు సిఫారసు చేశారని వినతిపత్రాన్ని అందజేశారు. హైకమాండ్ నేతలో సమావేశం తర్వాత పార్టీ హెడ్ ఆఫీస్ ఏఐసీసీలో రామకృష్ణ మీడియాతో మాట్లాడారు. సామాన్య కార్యకర్తలు సైతం అగ్రనాయకత్వాన్ని కలుసుకొని తమ అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీ లో ఉంటుందన్నారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనమని, అలాంటి పార్టీలో కార్యకర్తగా కొనసాగుతున్నందుకు గర్వ పడుతున్నట్లు చెప్పారు. ఒక దళిత బిడ్డగా... రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసి, బడుగు బలహీన వర్గాలకు, దళితులకు, గిరిజనులకు న్యాయం జరిగేలలా అంకితభావంతో పని చేస్తోన్నట్లు చెప్పారు.

## అంబేద్కర్ అభయహస్తం అమలుకై ఉద్యమిద్దాం

చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 08 (అన్వేషణేత్రం):

అంబేద్కర్ అభయహస్తం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడలో ఏమ్మార్పిస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ ఆధ్వర్యంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. . మధ్యాహ్నం ఒంటి గంటకు పురపాలక సంఘం ప్రాంగణంలో సభ జరుగుతుందని పేర్కొన్నారు. సభకు మాదిగలు, దళితులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు.గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడారని, వర్గీకరణ సాధించినప్పటికీ దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, భూమిలేని ఎస్సీ కుటుంబాలకు భూమి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు దళితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దళితుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలుతరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శులు మిద్దె వెంకటయ్య, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల వెంకన్న మాదిగ, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి సూరయ్య మాదిగ, జిల్లా నాయకులు మొండికత్తి లింగయ్య మాదిగ, కందుకూరు నాగేశ్వరరావు మాదిగ, ఉప్పల వినోద్ మాదిగ, నారకట్ల ప్రసాద్ మాదిగ, పంది ఏసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## వ్యక్తి మిస్సింగ్...కేసు నమోదు

మిర్యాలగూడ,అన్వేషనేత్రం :

పై ఫోటోలో కనపడుతున్న వ్యక్తి పేరు బత్తుల సైదారావు (45),కులం:వడ్డెర,వృత్తి:పాత ఇనుప సామాను వ్యాపారం.నివాసం:హౌస్ నెం.5-332, తాళ్లగడ్డ, మిర్యాలగూడ టౌన్,నల్గొండ జిల్లా నందు నివాసం ఉంటున్నారు. ఆగస్టు 7వ తేదీన ఉదయం సుమారు 08:25 గంటల సమయంలో బత్తుల సైదారావు పనిమీద బయటకు వెళ్తున్నానని తన భార్యకు చెప్పి ఇంటి నుండి వెళ్లాడు.అప్పటి నుండి ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాలేదు. బత్తుల సైదారావు సుమారు 5 అడుగుల 2 అంగుళాల ఎత్తు కలిగి, చామనఛాయ రంగులో ఉంటాడు. ఇంటి నుండి వెళ్లేటప్పుడు గ్రే కలర్ షర్ట్,వైట్-బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు.కుటుంబ సభ్యులు,బంధువులు తెలిసిన వారి వద్ద విచారించినప్పటికీ ఎటువంటి ఆచూకీ లభించలేదు.దీనిపై అతని భార్య అయిన బత్తుల లక్ష్మి మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అదృశ్యమైన బత్తుల సైదారావు ఆచూకీ కోసం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బత్తుల సైదారావు ఆచూకీ తెలిసినవారు లేదా ఎక్కడైనా కనిపించినట్లయితే వెంటనే మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా కోరుతున్నాము.ఆచూకి తెలిసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 1). 8712670149 (ఎమ్. నాగభూషణ్ రావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్), 2) 8121370505.





RNI.No. TELTEL/2010/32434
# అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక




# ఆసియాలో బెస్ట్ టెస్ట్ కెప్టెన్ కోహ్లీ..

క్రికెట్‌లో టెస్టు ఫార్మాట్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. వన్డే, టీ20లతో పోలిస్తే టెస్టుల్లో మ్యాచులు గెలవడం భిన్నం. ఆట సాగే ఐదు రోజులు ఆధిపత్యం చలాయించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఒక్కోసారి ఒక సెషన్ ఆట గమనాన్నే మార్చేస్తుంది. అయితే కొందరు సారథులు మాత్రం.. జట్టుకు వరుసగా విజయాలు అందిస్తూ రికార్డులు క్రియేట్ చేశారు. వెస్టిండీస్‌తో రెండో టెస్టులో గెలవడం ద్వారా పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్.. తన జట్టును 8 వరుస ఓటముల తర్వాత విదేశీ గడ్డపై టెస్టు మ్యాచులో గెలిపించాడు. ఈ జాబితాను పరిశీలిస్తే, భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లీ నేతృత్వంలో టీమిండియా ఏకంగా 40 టెస్టు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. దీంతో రన్ మెషిన్.. ఆసియాలోనే అత్యంత విజవంతమైన సారథిగా నిలిచాడు. ఈ లిస్ట్‌లో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 27 విజయాలతో రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ మిస్బా-ఉల్-హక్ 26 విజయాలతో మూడో స్థానంలో నిలవగా, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 21 విజయాలతో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆ తర్వాత శ్రీలంక దిగ్గజాలు సనత్ జయసూర్య (18), మహేల జయవర్ధనే (18) సంయుక్తంగా తదుపరి స్థానాల్లో ఉన్నారు.ఇక టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సారథ్యంలో భారత్.. 12 టెస్టు మ్యాచులలో విజయం సాధించింది.









## వన్డే వరల్డ్ కప్ రేసులో
# భువీ, షమీ

టీమిండియా సీనియర్ పేసర్లు భువనేశ్వర్ కుమార్ , మహమ్మద్ షమీలు 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకుంటారా అనే విషయంపై జోరుగా చర్చ జరుగుతోంది. కొందరు వారికి ఆ సామర్థ్యం ఉందని పేర్కొంటున్నారు. మరికొందరేమో అది సాధ్యం కాదని పేర్కొంటున్నారు. తాజాగా ఇదే విషయంపై టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా మాట్లాడాడు. వన్డే ప్రపంచకప్ ప్రణాళికల్లో భాగం కావాలంటే వీరిద్దరూ రంజీ ట్రోఫీ వంటి సుదీర్ఘ ఫార్మాట్లు ఆడటం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌లో ఆర్సీబీ విజయాలో భువీ కీలక పాత్ర పోషించినప్పటికీ, కేవలం టీ20లలో 4 ఓవర్లు బౌలింగ్ చేయడం ద్వారా వన్డే ప్రపంచకప్‌కు సిద్ధం కావడం సాధ్యపడదన్నాడు.భువనేశ్వర్ జనవరి 2024 నుంచి ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు, అలాగే డిసెంబర్ 2023 నుంచి లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడలేదని చోప్రా గుర్తు చేశాడు. వన్డే క్రికెట్‌లో మ్యాచ్‌కు 10 ఓవర్లు బౌలింగ్ చేయడంతో పాటు 50 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేయాల్సి ఉంటుందని చెప్పాడు. అందుకు తగిన ఫిట్‌నెస్ సాధించాలంటే రంజీ మ్యాచ్‌లు ఆడటం తప్పనిసరి అని విశ్లేషించాడు. బీసీసీఐ సెలెక్టర్లు భువీని వరల్డ్ కప్ రేసులో ఉంచాలనుకుంటే, ఇప్పటి నుంచే అతడిని జట్టులోకి తీసుకుని వరుస సిరీస్‌లలో అవకాశం ఇవ్వాలని సూచించాడు. మరోవైపు, మహమ్మద్ షమీ పరిస్థితి భువీ కంటే కాస్త మెరుగ్గా ఉందని చోప్రా పేర్కొన్నాడు. షమీ ఇటీవలే రంజీ ట్రోఫీలో పాల్గొని 37 వికెట్లు పడగొట్టాడని, త్వరలో దులీప్ ట్రోఫీలో కూడా ఆడనున్నందున అతనికి ఫిట్‌నెస్ పరంగా మెరుగైన అవకాశం ఉందని చెప్పాడ. అయినప్పటికీ, ఐపీఎల్‌లో వ్యక్తిగత ప్రదర్శనల విషయానికి వస్తే షమీ కంటే భువనేశ్వర్ కుమారే కొంత ముందంజలో ఉన్నాడని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. రాబోయే వెస్టిండీస్ వన్డే సిరీస్ ద్వారా టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచనలపై స్పష్టత వస్తుందని ఆకాశ్ చోప్రా అన్నాడు. సెలెక్టర్లు ఈ ఇద్దరిలో ఒకరిని మాత్రమే ఎంపిక చేసే అవకాశం ఉందని, అసలు ఇద్దరినీ తీసుకోకపోతే వారి కెరీర్ ముగిసినట్లేనని వివరించాడు. కాగా, భువనేశ్వర్ కుమార్ భారత్ తరఫున చివరిగా జనవరి 2022లో వన్డే ఆడగా, షమీ చివరిసారిగా గతేడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపించాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక




## నవంబర్ 6న
# రామాయణ విడుదల

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.

# చకచకా రాకా మూవీ షూటింగ్

## మెటర్నిటీ బ్రేక్‌లో దీపికా పడుకొణె

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నిటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నిటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎ÷-లాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పదుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పదుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది.భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా
నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# తండ్రి నాగబాబుతో వరుణ్ తేజ్ బరి

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ముందు చిత్రబృందం జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తుండగా, తాజాగా ఓ ఇంటర్వ్యూలో వరుణ్ తేజ్ తన తదుపరి సినిమా గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. తొలిసారిగా తన తండ్రి నాగబాబుతో కలిసి ఒకే సినిమాలో నటించబోతున్నట్లు ప్రకటించారు. నాగబాబు నటుడిగా చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, సాయిధరమ్ తేజ్ సహా మెగా కుటుంబానికి చెందిన పలువురు హీరోలతో కలిసి నటించారు. అయితే ఆశ్చర్యకరంగా తన కుమారుడు వరుణ్ తేజ్‌తో మాత్రం ఇప్పటివరకు పూర్తి స్థాయి సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకోలేదు.






Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434